www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను


ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -316 శుక్రవారం 31 జనవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## నేటినుంచి పార్లమెంట్



# బడ్జెట్ సమావేశాలు...!!

### ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం


### సమావేశాలపై ప్రభుత్వం అఖిలపక్ష భేటీ నిర్వహణ

### విపక్షాలకు వక్ఫ్ తదితర బిల్లుల జాబితా అందచేత



న్యూఢిల్లీ, జనవరి 30:ప్రజావినికిడి:
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి.తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది.

మిగతా 2లో





## విద్యాసంస్థల్లో దివ్యాంగులకు
# 5 శాతం రిజర్వేషన్లు

హైదరాబాద్‌జనవరి 30:ప్రజావినికిడి:
రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా, ఆయా వర్గాల విద్యార్థుల ప్రవేశాలకు గరిష్ట వయోపరిమితిలో 5 సంవత్సరాల మినహాయింపు అందజేశారు. దివ్యాంగుల హక్కుల చట్ట నిబంధనల ప్రకారం, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఈ ఉత్తర్వులను విడుదల చేశారు.ఐజీతీజీ ంణణజీసలిజీ : సైలెంట్ గా సెట్ చేస్తున్న కాజల్ అగర్వాల్.. లైనప్ మాములుగా లేదుదివ్యాంగులను మొత్తం ఐదు కేటగిరీలుగా విభజించి, ప్రతి వైకల్యానికి ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయనున్నారు:

## జాతిపితకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

### రాజ్‌ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించిన నేతలు



# ఫోన్‌ట్యాపింగ్ నిందితులకు బెయిల్

### భుజంగరావు, రాధాకిషన్‌లకుబెయిల్ మంజూరు చేసిన హైకోర్టు
### పాస్‌పోర్టులు, పూచీకత్తులుసమర్పించాలని న్యాయస్థానంఆదేశం

**హైదరాబాద్** జనవరి 30:ప్రజావినికిడి:
రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న మాజీ అదనపు ఎస్‌పి భుజంగరావు, మాజీ డిసిపి రాధాకిషన్‌రావుకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయలతో కూడిన 2 షూరిటీలూ సమర్పించాలని న్యాయస్థానం షరతు విధించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సమర్పించాలని ఇద్దరికీ ధర్మాసనం ఆదేశించింది.

మిగతాది 2లో...



# మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,జనవరి 30:ప్రజావినికిడి:
జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు బాపూకు నివాళి అర్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాపుఘాట్ లో గవర్నర్ జిష్ణ దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉన్నతాధికారులు నివాళు లు అర్పించారు. బాపూఘాట్ చేరుకున్న వీరంతా బాపూ విగ్రహం వద్ద పూలు అర్పించి నివాళి అర్పించారు. సర్వమత ప్రార్థనలు సాగాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పలువురు ప్రముఖుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.



## ప్రజల తరపున ప్రశ్నిస్తే బయటకి గెంటెస్తారా..?

### :కెటిఆర్



జనవరి 30:ప్రజావినికిడి:
జిహెచ్ఎంసి బిఆర్ఎస్ కార్పొరేటర్ల అక్రమ అరెస్టును బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్రంగా ఖండించారు. జిహెచ్ఎంసి పాలకమండలి సమావేశంలో హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టినందుకు కార్పొరేటర్‌లను అరెస్టు చేయడం దుర్మార్గం అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని కోటి మంది నగర ప్రజల తరపున ప్రశ్నిస్తే బయటకి గెంటెస్తారా..? అని ప్రశ్నించారు. గత సంవత్సరం పెట్టిన బడ్జెట్ నిధులను కనీసం కూడా ఖర్చు చేయకుండా.. మరోసారి అవే కాగితాల పైన అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకుతమ ప్రజా ప్రతినిధుల గొంతు నొక్కుతారా%ా%? అని అడిగారు. **మిగతాది 2లో...**

## జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్
# సమావేశం రసాభాస

మేయర్ పోడియంపైకి ప్లకార్డులను విసిరేసిన కార్పొరేటర్లు

మేయర్‌ను అడ్డుకున్న బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు

తోసేసుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు



2లో.

## కుంభమేళాలో మరోమారు అగ్నిప్రమాదం

సెక్టార్-22 వద్ద మంటలు చెలరేగి టెంట్లు దగ్ధం



2లో.

## ఉస్మానియా ఆసుపత్రికి నేడు సిఎం శంకుస్థాపన



2లో.

# ఫోన్‌ట్యాపింగ్ నిందితులకు బెయిల్

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసులో పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని భుజంగరావు, రాధాకిషన్ రావుకు హైకోర్టు పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని చాలా కీలకమైన అంశాలు బయటపడ్డ విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు పాత్ర ఉందని దర్యాప్తు అధికారులు నిర్ధారించారు. నాంపల్లి కోర్టు వీరి బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది.దీంతో హైకోర్టును ఇద్దరు ఆశ్రయించారు. ఈ కేసులో పదినెలలకు పైగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని ఇరువురు హైకోర్టును కోరారు. వారి ఆరోగ్య పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం ఇద్దరికీ బెయిల్ మంజూరు చేసింది. అలాగే ఈకేసులో ఇంకా విచారణ సాగుతోందని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని, దర్యాప్తు అధికారులను కూడా ప్రభావితం చేసేలా ప్రయత్నిస్తే చర్యలు తప్పవని హైకోర్టు స్పష్టం చేసింది. విదేశాలకు పారిపోయేందుకు అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించడంతో వారి వ్యక్తిగతమైన పాస్ట్‌పోర్టులను సమర్పించాలని ఆదేశించింది. పోలీసులు ఎప్పుడు పిలిచినా వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశాలు జారీచేసింది. శుక్రవారం ఉదయం బెయిల్‌పై విడుదలయ్యే అవకాశం ఉంది.

# జాతిపితకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

న్యూఢిలీజనవరి 30:ప్రజావినికిడి: జాతిపిత, స్వాతంత్య సమరయోధుడు మహాత్మాగాంధీ వర్థంతి సందర్భంగా జాతి యావత్తూ నివాళి అర్పించింది. ఈ సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ నివాళు లర్పించారు. వారు బాపూజీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. పలువురు కేంద్ర మంత్రులు సైతం నేడు గాంధీజికి నివాళులర్పించారు. స్పీకర్ ఓం బిర్లా సైతం నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా జాతిపితకు నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లి కార్జున ఖర్గేలు కూడా జాతిపితకు ఘనంగా నివాళి అర్పించారు. వీరంతా మహాత్ముడికి నివాళి అర్పించారు. పలు రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులు, మంత్రులు నివాళి అర్పించారు.

# బడ్జెట్ సమావేశాలు...!!

(మొదటి పేజీ తరువాయి)

దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ జైరామ్ రమేశ్, గౌరవ్ గగోయ్ సహా ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు హాజరయ్యారు. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం అయిన అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి.

# కుంభమేళాలో మరోమారు అగ్నిప్రమాదం

## సెక్టార్-22 వద్ద మంటలు చెలరేగి టెంట్లు దగ్ధం



లక్నో, జనవరి 30:ప్రజావినికిడి: ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట జరిగిన మరుసటి రోజే భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమమైన మహాకుంభమేళాలో అగ్ని ప్రమాదం జరగడం ఇది రెండోసారి. జనవరి 19న తొలి అగ్నిప్రమాదం జరిగింది. తాజాగా, గురువారం సెక్టార్-22 ప్రాంతంలో మంటలు చెలరేగి ఇప్పటికే అనేక టెంట్లు దగ్ధమయ్యాయి. అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. సీనియర్ అధికారులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు చెలరేగిన స్థలంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. అయితే, అగ్ని ప్రమాదానికి కారణాలేమిటో ఇంకా తెలియాల్సి ఉంది. కాగా, మౌని అమావాస్య సందర్భంగా బుధవారం తొక్కిసలాట జరిగింది. ఈ విషాధ ఘటనలో 30 మంది మరణించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ధృవీకరించింది. వాస్తవానికి 40 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు అనధికారిక సమాచారం. జనవరి 19న జరిగిన కూడా అగ్ని ప్రమాదం జరిగి సుమారు18 టెంట్లు దగ్ధమయ్యాయి. మొత్తంగా మహాకుంభమేళా ప్రారంభైన నాటి నుంచి మూడు అవాంఛనీయ ఘటనలు జరిగాయి. వీటిలో తొక్కిసలాటే అత్యంత విషాదకర ఘటన.మహాకుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం జరిగింది.

--------------------

# రిజర్వేషన్ల పెంపు తరువాతే స్థానిక ఎన్నికలు

**ఏఐసిసికి ఎంఎల్‌సి అభ్యర్థుల జాబితా అధిష్ఠానానిదే తుదినిర్ణయం**

**హామీల అమలుపైప్రజలను మోసం చేయం**

**మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్**



హైదరాబాద్:జనవరి 30:ప్రజావినికిడి:

రిజర్వేషన్ల పెంపు తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తామని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. అధికార యం త్రాంగం వల్ల పథకాలు కొంత క్షేత్రస్థాయిలోకి వెళ్లడం లేదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు కొంత ఆలస్యం కావచ్చు కానీ, ప్రజల్ని మాత్రం మోసం చేయమని, బిఆర్ఎస్ మాదిరిగా అబద్ధాలు చెప్పి చేతులు ఎత్తేయడం లేదని ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని పథకాల అమలు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్,
టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక ఎమ్మెల్యేల అభిప్రాయ ప్రకారం ఉంటుందన్నారు. అభ్యర్థుల జాబితా ఇప్పటికే ఏఐసిసికి పంపించామని అధిష్టానానిదే తుది నిర్ణయమని ఆయన అన్నారు. అభ్యర్థుల ఎంపికపై వచ్చే నెల 3వ తేదీన సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కుల సర్వే జరిగితే తమకు నష్టం జరుగుతుందని బిఆర్ఎస్, బిజెపిలు కుట్రలు చేశాయని, కానీ, కులగణన సంపూర్ణంగా పూర్తయిందని ఆయన పేర్కొన్నారు. కులగణన రిపోర్టుపై ఫిబ్రవరి 5వ తేదీన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం ఉంటుందని ఆయన చెప్పారు.

**మా సోషల్ మీడియా టీమ్ కొంత వీక్ ఉంది**

సిఎం రేవంత్ రెడ్డి తన నివాసం లేదా కమాండ్ కంట్రోల్ రూం నుంచే సమీక్షలు నిర్వహిస్తున్నారన్న బిఆర్ఎస్ విమర్శలను మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. సమయాన్ని బట్టి సిఎం ఇంటి దగ్గర సమీక్ష చేస్తారని, అం దులో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. సచివాల యం కూల్చి మళ్లీ కట్టాల్సిన అవసరం ఏమొచ్చిందో బిఆర్ఎస్ సమాధానం చెప్పాలన్నారు. తమ సోషల్ మీడి యా టీమ్ కొంత వీక్ ఉందని, దానిని పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రజలు ఎవ రూ ఫాంహౌజ్ పాలన కోరుకోరని, మానుప్యులేట్ సర్వేలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

**వచ్చే నెలలో రాష్ట్రానికి రాహుల్ గాంధీ**

ఫిబ్రవరి రెండో వారంలో సూర్యాపేట జిల్లాలో రాహుల్ గాంధీ సభ నిర్వహించబోతున్నామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. పటాన్‌చెరు కాంగ్రెస్ వివాదంపై కమిటీ నివేదిక ఇంకా రాలేదన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ జాతీయ నాయకులు సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి ఫొటోలు పెట్టుకుంటే బాగుటుందన్నారు. త్వరలో జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీపై ఫోకస్ చేస్తున్నామని, మేయర్ పీఠం గెలుచుకుంటామ న్నారు. గురువారం జరిగిన జీహెచ్ఎంసీ మీటింగ్‌కు బిజెపి సభ్యులు బిక్షాటన చేస్తూ వచ్చారని ఆయన అన్నారు. కానీ, కేంద్రం నుంచి హైదరాబాద్‌కు నయా పైసా తీసుకురాని ఇద్దరు కేంద్ర మంత్రులు మన రాష్ట్రం లో ఉన్నారని ఆయన విమర్శించారు. కేంద్రం రాష్ట్రానికి నిధులు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. సంవత్సర కాలంగా ప్రభుత్వ ఫలాలు అందరికీ అందుతున్నాయన్నారు.

# ప్రజల తరపున ప్రశ్నిస్తే బయటకి గెంటెస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస ప్రజా సౌకర్యాలను కూడా సరిగ్గా నిర్వహించలేని జిహెచ్ఎంసి అసమర్ధ తీరును ప్రశ్నిస్తే కూడా ఈ ప్రభుత్వం జీర్ణించుకోవడం లేదని చెప్పారు. హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. అప్పటిదాకా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురపాలక శాఖకు బాధ్యత వహిస్తున్న ముఖ్యమంత్రిని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. అరెస్టు చేసిన కార్పొరేటర్‌లను,బిఆర్ఎస్ పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలను చేయకుండా అరెస్టుల పేరుతో ప్రజాప్రతినిధులను అణగదొక్కాలని చూస్తే ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని కెటిఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్ సమావేశం రసాభాస

హైదరాబాద్,జనవరి 30:ప్రజావినికిడి: జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్ సమావేశం రసాభాసగా మారింది. మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం గురువారం ఉదయం ప్రారంభమైంది. అయితే సమావేశం మొదలైన వెంటనే గందరగోళ పరిస్థితి నెలకొంది. ముందుగా బడ్జెట్ ప్రవేశపెడుతామని మేయర్ చెప్పగా.. అందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు ససేమిరా అన్నారు. ముందు ప్రజా సమస్యలపై మాట్లాడాలని రెండు పార్టీల సభ్యులు పట్టుబట్టారు. ప్లకార్డులు పట్టుకుని మేయర్ పోడియం వద్దకు వచ్చిన బీఆర్ఎస్ కార్పొరేటర్లను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్.. బీఆర్ఎస్ సభ్యుల నుంచి ప్లకార్డులను లాక్కొని చించేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరు పార్టీల కార్పొరేటర్లు ఒకరినొకరు తోసేసుకున్నారు. సమావేశం మొదలైన ఐదు నిమిషాల్లోనే తీవ్ర గందరగోళం నెలకొనడంతో మార్షల్స్ కౌన్సిల్ మీటింగ్‌లోకి ప్రవేశించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు ఒకరినొకరు తోసుకోవడంతో పాటు దుర్భాషలాడుకున్నారు. మేయర్ పోడియంపై బీఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు విసిరారు. వెంటనే మార్షల్స్ అక్కడకు చేరుకుని బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను రాష్ట్రంలో అమలుకావడం లేదని, గ్రేటర్ హైదరాబాద్‌లో నిధులు ఎక్కడిక్కడ దుర్వినియోగం అవుతున్నాయని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగట్లేదని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్లకార్డులు పట్టుకుని కౌన్సిల్ మీటింగ్‌కు వచ్చారు. మేయర్ వద్దకు దూసుకెళ్తున్న క్రమంలో కాంగ్రెస్ కార్పోరేటర్లు సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్ వారిని అడ్డుకున్నారు. వెంటనే మార్షల్స్ అక్కడకు చేరుకుని బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేశారు. మరోవైపు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు విరుచుకుపడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటే అని అందుకే సమావేశం ముందుకు జరగకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారని కమలం పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.

# విద్యార్థుల ఫోన్లకే ఇంటర్ హాల్ టికెట్లు




హైదరాబాద్ జనవరి 30:ప్రజావినికిడి:

విద్యార్థుల ఫోన్లకే ఈ ఏడాది ఇంటర్మీడియేట్ హాల్ టికెట్లు రానున్నాయి. గతంలో కేవలం కళాశాలలకు హాల్ టికెట్లు పంపించడంతో పాటు వెబ్‌సైట్‌లో పెట్టి డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించేవారు. కానీ ఈ సారి ఇంటర్ బోర్డు అధికారులు విద్యార్థులు ఇచ్చిన మొబైల్ ఫోన్ నెంబర్లకు లింకు పంపిస్తున్నారు. ఆ లింకుపై క్లిక్ చేసి మొదటి ఏడాది విద్యార్థులు ఎస్ఎస్‌సి హాల్‌టికెట్ నెంబర్, రెండో ఏడాది విద్యార్థులు మొదటి ఏడాది హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేస్తే వారి హాల్‌టికెట్ వస్తుందని, ఆ హాల్‌టికెట్‌తో విద్యార్థులు పరీక్షలకు హాజరు కావచ్చని అధికారులు తెలిపారు. బుధవారం నుంచి ప్రథమ సంవత్సరంవిద్యార్థులకు ఇంటర్నల్ పరీక్షలు ఉన్నందున ఇప్పటికే వారికి లింకు పంపించామని పేర్కొన్నారు. ఇంటర్నల్ పరీక్షలకు హాల్ టికెట్ లేకున్నా విద్యార్థులను పరీక్షలకు అనుమతించినట్లు చెప్పారు. గురువారం జరిగిన పర్యావరణ పరీక్షకు 128 మంది విద్యార్థులను హాల్ టికెట్ లేకున్నా పరీక్ష రాయడానికి అనుమతించామని తెలిపారు. ద్వీతీయ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ఉన్నందున త్వరలో పంపిస్తామని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 9.50 లక్షల మంది మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారు.

# విమాన ప్రమాదంలో అందరూ మృతి చెందినట్లే

**ఇప్పటికే 28 మృతదేహాలు వెలికితీత**


**ప్రాణాలతో మిగిలే ఛాన్స్ లేదన్న అధికారులు**



వాషింగ్టన్,జనవరి 30:ప్రజావినికిడి:

వాషింగ్టన్ సమీపంలో ప్రయాణికుల విమానం, సైనిక హెలికాప్టర్ ఢీ కొన్న ఘటనలో విమానంలో ఉన్న మొత్తం 64 మంది ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని అక్కడి అగ్నిమాపక శాఖ చీఫ్ వెల్లడించారు. ఇప్పటి వరకు 28 మృతదేహాలను నదిలోంచి బయటకి తీసినట్లు తెలిపారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, విమానంలో ఉన్న వారెవరూ ప్రాణాలతో బయటపడే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. గత 24 ఏళ్లలో అమెరికాలో ఇదే అతిపెద్ద ప్రమాదమన్నారు. విమానం తలకిందులుగా నది అడుగుభాగంలో కూరుకుపోయిందని, అక్కడికి దగ్గర్లోనే హెలికాప్టర్ శకలాలను కూడా గుర్తించామని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్న జాన్ డొన్నెలీ తెలిపారు. కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరిన పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానాన్ని.. స్థానికంగా పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఘటన సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. ఇక, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారని, వీఐపీలు ఎవరూ లేరని రక్షణ శాఖ అధికారులు తెలిపారు. వీరి గురించి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# ఉస్మానియా ఆసుపత్రికి నేడు సిఎం శంకుస్థాపన



హైదరాబాద్ జనవరి 30:ప్రజావినికిడి:రాష్ట్ర వైద్యారోగ్య చరిత్రలో మరో కొత్త శకం ప్రారంభం కానుంది. వందేళ్లుగా తెలంగాణతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు సేవలందించిన ఉస్మానియా నూతన ఆసుపత్రికి నూతన భవనం నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రి అఫ్జల్‌గంజ్‌లో ఉండగా.. నూతన ఆసుపత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మించనున్నారు. నూతన ఆసుపత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేయనున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో మొత్తం 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నఈ నూతన ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.రాబోయే వందేళ్ల అవసరాలకు తగినట్లు నూతన ఆసుపత్రిని నిర్మించాలని ఇటీవల నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా.. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవ లు, ప్రతి విభాగానికి ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లు, ప్రతి థియేటర్‌కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసియు వార్డులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒకే చోట అన్నిరకాల డయాగ్నసిస్ సేవలు,అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మార్చురీ, స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్ కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్లకు రూపకల్పన చేశారు. అలాగే అండర్ గ్రౌండ్ రెండు ఫ్లోర్లలో పార్కింగ్, ఆసుపత్రి సమీపంలో ఫైర్ స్టేషన్, ఆసుపత్రి చుట్టూ విశాలమైన రహదారులు, ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడికైనా ఫైర్ ఇంజిన్లు, అంబులెన్స్‌లు తిరిగే మార్గాలు, దివ్యాంగులు ఆసుపత్రిలోకి రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంప్‌లు, ఆసుపత్రిలోని రోగులకు సహాయకులుగా వచ్చే వారు సేద తీరేందుకు డార్మెటరీలు, క్యాంటీన్, మరుగుదొడ్లు నిర్మించనున్నారు.

# పాలమూరు బిడ్డగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కు నిధులు కటాయించండి..

- షాద్ నగర్నియోజకవర్గానికి రెండోసారి వస్తున్న ముఖ్యమంత్రి వైఖరి స్పష్టం చేయాలి..
- కాంగ్రెస్ బడ్జెట్లో లక్ష్మీదేవి పల్లి ప్రస్తావన లేకపోవడం విచారకరం..
- పద్మ అవార్డుల్లో ఎలాంటి రాజకీయం లేదు..
- ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేని వాళ్లకు అవార్డులు ఎలా ఇస్తారు..?
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..
- లక్ష్మీదేవి పల్లి పై కాంగ్రెస్,బిఆర్ఎస్ విధానాలు ఒక్కటే..
- బండి సంజయ్ పట్ల షాద్ నగర్ "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్", వ్యాఖ్యలు సరికావు..
- మొగలిగిద్ద వార్షికోత్సవానికి వస్తున్న సీఎం మా విన్నపాలు వినాలి..అందె బాబయ్య..
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల మధ్య రాజకీయ దూషణలు సరికావు.. చెంది మహేందర్ రెడ్డి..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
గురువారం ఏ బి కాంప్లెక్స్ లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య చెంది మహేందర్ రెడ్డి,పాతపల్లి కృష్ణారెడ్డి,ప్యాట అశోక్,వంశీ కృష్ణ,ఋషికేష్,హరి భూషణ్,శ్రీనివాస్ చారి మల్చలం రాము,తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్బంగా
**నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,**
లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పై ఏ ప్రభుత్వాలకు స్పష్టమైన వైఖరి లేదని స్పష్టం చేశారు. ఆనాడు ముఖ్యమంత్రిగా పనిచేసిన కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ హయాంలో 35 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను ఆనాడు కేటాయించడం జరిగిందని,ఆ తర్వాత తెలంగాణ ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు జిల్లా నుండి పార్లమెంటు సభ్యుడుగా గెలుపొందాక లక్ష్మీదేవి పల్లి బడ్జెట్ అదే విధంగా డిజైన్ మార్పులు జరిగాయని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రాజెక్టు డిజైన్ లో భాగంగా శ్రీశైలం నుండి నార్లాపూర్ ఏదుల వట్టెం కరివిన ఉదండాపూర్ చివరి రిజర్వాయర్ గా లక్ష్మీదేవిపల్లిని డిజైన్ చేశారని ప్రతిరోజు 1.5 టిఎంసి నీటిని విడుదల చేస్తూ మొత్తంగా నెలకు 90 టీఎంసీ నీరు వచ్చే విధంగా రిజర్వాయర్ రూపొందించారని గుర్తు చేశారు.కానీ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం నిధులు కాదు కదా తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని విమర్శించారు. ఇప్పుడు పాలమూరు బిడ్డగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నందున ఈ నియోజకవర్గానికి రెండవ దఫా వస్తున్నందుకు ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును నిర్మించేందుకు స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించి పోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి మొగలిగిద్ద పాఠశాల 15వ వార్షికోత్సవానికి రావడానికి తాను మనస్పూర్తిగా స్వాగతిస్తున్నానని అన్నారు.ఈ ప్రాంతం భూగర్భ జలాల పైన మొత్తంగా ఆధారపడి ఉందని రైతులు వ్యవసాయపరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందుకే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులు ప్రారంభిస్తే ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని ఆయన అన్నారు.

### బండి సంజయ్ ను అలా విమర్శించడం ఎమ్మెల్యేకు తగదు..

కేంద్ర మంత్రి బండి సంజయ్ ను తొండి సంజయ్ అంటూ వ్యక్తిగతంగా దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆయన హోదాకు



సరిపోదని శ్రీవర్ధన్ రెడ్డి హితవు పలికారు.గద్దర్ పద్మ అవార్డు విషయంలో ఎవరి భావజాలాన్ని ఎవరిపై రుద్దుతున్నారని ప్రశ్నించారు. ఎంతోమంది ఐఏఎస్ ఐపీఎస్ సామాన్య ప్రజలు రాజకీయ నాయకులను హత్య చేయించిన ఆరోపణలు గద్దర్ పై ఉన్నాయని పద్మ అవార్డుల ఎంపిక కమిటీ దానిని దృష్టిలో పెట్టుకొని ఇవ్వకపోవడం భారతీయ జనతా పార్టీకి ఏం సంబంధం అని అన్నారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని వ్యక్తి గద్దర్ అని అన్నారు. అందుకే తాను ఓటు కూడా వేయనని పలు సందర్భాల్లో చెప్పారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య విలువలు తెలియని వ్యక్తులకు పద్మ అవార్డులు ఎలా వరిస్తాయని శ్రీవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు.పద్మ అవార్డుల ఎంపికలో కాంగ్రెస్ నాయకుల భావజాలాన్ని బిజెపిపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగ పేరును పద్మ అవార్డుల కోసం ఎందుకు ఎంపిక చేయలేదని శ్రీవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు.ఈ సందర్భంగా మీడియా అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు.

### నేను మొగిలిగిద్ద విద్యార్థినే
#### - బిజెపి నేత అందే బాబయ్య..

నేను కూడా మొగిలిగిద్ద పాఠశాలలో చదువుకున్నానని పాఠశాల భవన అభివృద్ధికి ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పిస్తానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య స్పష్టం చేశారు.మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అత్యాధునిక పాఠశాల భవనాన్ని మంజూరు చేయాలని కోరనున్నట్లు తెలిపారు.అదేవిధంగా గ్రామ అభివృద్ధి తో పాటు లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం, మొగిలిగిద్ద చించోడు మండలాలను చేసే విధంగా వినతి పత్రాన్ని సమర్పిస్తానని వివరించారు.గతంలో వీర్లపల్లి శంకర్ ఈ రెండు గ్రామాలను మండలాలుగా చేయాలని ప్రత్యక్షంగా పరోక్షంగా డిమాండ్ చేశారని ఇప్పుడు తాము కూడా అదే విషయం చెబుతున్నామని ఈ రెండు గ్రామాలను మండలాలుగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు.

### పరస్పర విమర్శలతో అభివృద్ధి కాదు
#### -చెంది మహేందర్ రెడ్డి

పరస్పర రాజకీయ విమర్శలతో నియోజకవర్గ అభివృద్ధి కాజాలదని కాంగ్రెస్ టిఆర్ఎస్ మధ్య జరుగుతున్న రాజకీయ విమర్శలు కట్టిపెట్టి అభివృద్ధికి ఉపక్రమించాలని భారతీయ జనతా పార్టీ లీగల్ సెల్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి సూచించారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారని తమ అధికారాన్ని ఉపయోగించి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడాలని అనవసరమైన రాద్ధాంతం విమర్శలు చేసుకొని ఏం సాధించలేరని హితబోధ చేశారు. రాజకీయ విమర్శలతో ఏమి ఒరిగేది లేదని విమర్శలు కట్టిపెట్టి అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.ఈ విలేకరుల సమావేశంలో నరసింహ,పిట్టల నరేష్,అరవింద్ చారి, రాధిక,మోటే శ్రీనివాస్,జె నర్సింహా,కుడుముల బాల్ రాజ్,విజయ్ మోహన్,శ్రీనివాస్, మధుసూదన్ గౌడ్, నందు,రంగన్న గౌడ్, శివకృష్ణ,కుమార్ యాదవ్,విజయ్ కుమార్ కాసోజి శివ శంకర్ నాయక్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మానవుని స్థితిగతులను సమాజంలో
# ఉన్నత విలువలను ఇచ్చేది చదువు...
### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..

ప్రజావినికిడి,(షాద్ నగర్):ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ ఉపాధ్యాయులు ఉన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలిచారు.అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కొనియాడారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య..శివకుమారి శశిధర్ ఉపాధ్యాయురాలు పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిఅందే బాబయ్యషాద్ నగర్ పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి శశిధర్ పదవీ విరమణ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య పాల్గొని,సన్మానించారువారితో పాటు దేపల్లి అశోక్ గౌడ్,ప్యాట అశోక్,రమేష్,పిట్టల సురేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందని,తరగతి గదుల్లో దేశం యొక్క భవిష్యత్తుకు భావిభారత నిర్మాణానికి నిర్మాతలు ఉపాధ్యాయులని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ ఉపాధ్యాయులు పని చేస్తున్నారని,అందుకోసం ప్రభుత్వ పాఠశాలల్లో చదుకుంటున్న విద్యార్థులు అవకాశాలు లేక ఇక్కడ చదువుకుంటున్నాము అనే భావన లేకుండా ఉండాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న అనేక మంది ఉన్నత స్థాయిలో నిలిచారని,రాష్ట్రపతి గా ఎన్నికైన అబ్దుల్



కలాం కావొచ్చు ఇంకా అనేక మంది శాస్త్రవేత్తలు కావొచ్చు అదేవిదంగా సమాజాన్ని ప్రభావితం చేసే రాజకీయ నాయకులు ముఖ్యమంత్రులు ఉన్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడం పేదరికంగా భావించొద్దని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యాఅర్హతలు ఉండి మరియు ఎన్నో పరీక్షలు నెగ్గి వచ్చిన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు.కావున ప్రభుత్వ పాఠశాలలను అందరూ



సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సందర్బంగా అందే బాబయ్య మాట్లాడుతూ,మానవుని యొక్క స్థితి గతులను అలాగే సమాజంలో ఉన్నత విలువలను ఇచ్చేది చదువు ఒక్కటే అని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం పేదరికంగా భావించకుండా ఉన్నత లక్ష్యాలతో విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 420 హామీలు..420 రోజులు..
### దగాపడ్డ తెలంగాణ బిడ్డలకు మళ్లీ అవే కష్టాలు..అవే కన్నీళ్లు..





ప్రజావినికిడి,(మీర్ పేట్):
ఓ మహాత్మా...ఓవైపు రైతులను.. మరోవైపు మహిళలను.. ఇంకోవైపు వృద్ధులు..వికలాంగులను,2 లక్షల ఉద్యోగాలిస్తామని యువతను,ఇలా ప్రతి వర్గాన్ని నయవంచనకు గురిచేసిన ఈ కాంగ్రెస్ సర్కారుకు ఇప్పటికైనా కళ్లు తెరిపించాలని మిమ్మల్ని సవినయంగా కోరుకుంటున్నాము. నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్థ సీఎంకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్నాము. దశాబ్దాలపాటు దగాపడ్డ తెలంగాణ బిడ్డలకు మళ్లీ అవే కష్టాలు,అవే కన్నీళ్లలో చిక్కుకుని విలవిలలాడుతున్న వేళ ఈ దద్దమ్మ సర్కారుకు 420 హామీల్లో కొన్నైనా అమలుచేసే తెలివినివ్వాలని మిమ్మల్ని సవినయంగా ప్రార్థిస్తున్నాము.మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి నివాళులు అనంతరం వినతిపత్రం సమర్పణ..గురువారంరోజు జిల్లెలగూడ చందన చెరువు కట్ట పైన ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వారి వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.ఆర్.యస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు అర్కల భూపాల్ రెడ్డి,శ్రీ తీగల విక్రమ్ రెడ్డి,బొక్క రాజేందర్ రెడ్డి,బి.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులు దీప్ లాల్ చౌహాన్,యం.ఏ రజాక్,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి,భూపేష్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి,సిద్దాల పెద్ద బీరప్ప,సిద్దాల భారత్,లక్ష్మణ్ ముదిరాజ్,నాయకులు బలరామకృష్ణ,గోపి యాదవ్,మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి,శ్రీమతి జమాల్పూర్ సునీత బాల్ రాజ్,లత కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల నిర్మాణం ఓ చరితాత్మకం కార్యక్రమం..
### షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్..
### కళాశాల నిర్మాణానికి ప్రముఖ వ్యాపారవేత్త సాయిబాబా స్టోన్ క్రషర్ మిల్ అధినేత వెంకటరామిరెడ్డి 4 లక్షల రూపాయల విరాళం..


ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒక యజ్ఞ కార్యక్రమం లాంటిదని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం నాడు ప్రముఖ వ్యాపారవేత్త వెంకట్ రాంరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశిననాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా 4 లక్షల రూపాయలు విరాళం అందజేశారు. కళాశాల పేద విద్యార్థులకు



ఉపయోగపడే విధంగా ఓ యజ్ఞ కార్యక్రమం లాగా తీసుకున్నామని చెప్పారు.కళాశాల నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కళాశాల నిర్మాణంలో ప్రతి ఒక్కరు కృషి చేసి భాగస్వాములు కావాలన్నారు.పేద విద్యార్థులకు విద్యను ఉపయోగపడి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే యజ్ఞం లాంటిది.అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు.ఈ కార్యక్రమంలో కాశీనాథ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, అనంతం తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించు
### :పట్లోళ్ల కార్తీక్ రెడ్డి..

ప్రజావినికిడి, (శంషాబాద్):ఓ మహాత్మా ఈ ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించు.420 హామీలు ఇచ్చి 420 రోజులు అయ్యింది.. ఇప్పటికైనా,కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిపించి జ్ఞానోదయం కలిగించి,ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేల మంచి బుద్ధి ప్రసాదించమని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాదులోలో వినతి పత్రాన్ని అందజేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి..ఈకార్యక్రమంలో మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బోర్కుంట సతీష్,కొనమల్ల శ్రీనివాస్,కొమ్ము గోపాల్బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతు సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా.. కాంగ్రెస్ కు బుద్ధి ప్రసాదించు..!

- షాద్ నగర్ బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్..
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 420 రోజులు పూర్తి..
- కాంగ్రెస్ 420 హామీలపై గాంధీ వర్ధంతి సాక్షిగా నిరసన..
- షాద్ నగర్ లో గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు..
- గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారు..
- 420 హామీలను వెంటనే నెరవేర్చాలని పెద్ద ఎత్తున నినాదాలు..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
మహాత్మ కాంగ్రెస్ పార్టీకి,ప్రభుత్వానికి మంచి ఆలోచన ప్రసాదించి వారిచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చే విధంగా బుద్ధి ప్రసాదించాలని షాద్ నగర్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గాంధీ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని గంజ్ మహాత్మా గాంధీ విగ్రహానికి గురువారం బీఆర్ఎస్వీ షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు శీలం శ్రీకాంత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు వర్ధంతి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమానికి షాద్ నగర్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కే నరేందర్,వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ రైతు సమితి అధ్యక్షుడు తాండ్ర వెంకట్ రెడ్డి,రాయికల్ వెంకట్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 420 రోజులు అయిన సందర్భంగా అధిష్టానం రూపొందించిన 420 హామీలు అంటూ ఒక బుక్ లెట్ ను ప్రదర్శించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయ్యిందని మహాత్మా గాంధీ పేరు చెప్పుకొని రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి ప్రసాదించాలని ఈ సందర్భంగా విమర్శించారు.కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేశామా అని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని రవి యాదవ్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి ఓటేసినందుకు చాలా పాపం చేశామని ప్రాయశ్చిత్తం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎన్నో పథకాలు ప్రకటించి వాటిని అమలు చేయలేకపోయారని విమర్శించారు.లక్ష



రూపాయలు తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. వితంతువులకు, వృద్ధులకు ఇతరులకు పించన్లు పెంచారా అని నిలదీశారు..? రైతుబంధు ఇప్పటికీ రెండు సార్లు దుమ్మా కొట్టారని వివరించారు. 12 వేల జీవనభృతి ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అడిగేందుకు కూడా ఇప్పుడు సిద్ధంగా లేరని ఎన్నికల్లో ఎప్పుడైతే కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వస్తారు అప్పుడే కరువు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.బాధ్యతా యుతమైన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీని సంక్షేమ పథకాల అమలు కోరుతున్నామని కాంగ్రెస్ పార్టీ మారితే వచ్చేసారి కూడా అధికారం వారికి వస్తుందని ఇందులో తాము స్వార్థం కోరుకోవడం లేదని, తాము ప్రజలకు మాత్రం మంచి జరగాలని కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. గతంలో తాము చేసిన మంచి పనులకు రెండవసారి కూడా ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందామని గుర్తు చేశారు.అలా ప్రజలకు మంచి చేసి మీరు కూడా మార్పు చెందాలని ఆశించారు. ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలన్నదే తమ డిమాండ్ అని చెప్పారు.ఇచ్చిన ప్రతి హామీకి గాంధీ పేరు చెప్పుకొని రాజకీయం చేశారని ఇప్పుడు ఆ గాంధీ సాక్షిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయ్యిందని అందుకే వారిచ్చిన 420 హామీలు కూడా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్,వైస్ చైర్మన్ ఎమ్మెస్ నటరాజన్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, తాండ్ర వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, వీరేశం,సుధీర్, రఘునాథ్ యాదవ్, ఒగ్గు కిషోర్,బీశ్వ రామకృష్ణ,వెంకట్ రెడ్డి,మహమ్మద్ ఎజాజ్ (అడ్డు)జూపల్లి శంకర్, నందారం అశోక్ యాదవ్,జూపల్లి శంకర్,ఈగ వెంకట్రాంరెడ్డి, ప్రతాప్ రెడ్డి,నందకిషోర్,మన్నె నారాయణ,లంకాల రాఘవేందర్ రెడ్డి,సలీం,భిక్షపతి, గుండు అశోక్,కొండ మల్లేష్,గుడ్డు యాదవ్,కంది రాఘవేందర్ గౌడ్, శరత్ కృష్ణ,బి. బాలరాజు, బుగ్గకృష్ణ,కిరణ్,శీలం శ్రీకాంత్,రాజశేఖర్, పులిజాల నవీన్, తుప్పుడు నరసింహా, ధీమ గణేష్,సంజయ్, ఎస్పీ శివ,నరేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్‌లో ఘనంగా మహాత్మా గాంధీ 77వ వర్ధంతి




ప్రజావినికిడి, (నాంపల్లి):తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్)అధ్యక్షతన జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసీ ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్,కోశాధికారి బాలరాజ్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్,సభ్యులు శ్రీధర్ నాయుడు, ప్రత్యేక ఆహ్వానితులు సిటీ అధ్యక్షులు శ్రీకాంత్,మాజీ కార్యదర్శి ప్రభాకర్, జిల్లా యూనిట్ సభ్యులు సత్యనారాయణ జాఫర్,పిఆర్ఓ మొహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం అన్ని సమస్యలకు సమాధానం అని తెలియజేశారు. ఉద్యోగులు ఆందోళన చెందవద్దని,కేంద్ర సంఘ నాయకులతో కలిసి ప్రభుత్వం అతి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరించ పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రేవంత్ రెడ్డి కి మంచి బుద్ధిని ఇచ్చి హామీలు అమలు చేసేలా చూడాలి

**గాంధీ విగ్రహానికి వినతి పత్రం : మధుసూదనా చారి..మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత.. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..**




ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఆర్థిక పరిస్థితి లోతు తెలియక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీలిచ్చింది.సీఎం,మంత్రులు గ్యారంటీల పై పొంతన లేకుండా మాట్లాడుతున్నారు.ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చింది. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం లక్షా 43 వేల కోట్ల రూపాయల అప్పులు చేసింది. 420 హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ చార్ సౌ బీస్ పార్టీ గా మారింది.మధుసూదనా చారి మాట్లాడుతూ,

ఆర్థిక పరిస్థితి లోతు తెలియక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీలిచ్చిందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. స్పీకర్ ప్రకటన తో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల పై చేతులు ఎత్తివేసిందని అర్థం అవుతోంది.సీఎం,మంత్రులు కూడా గ్యారంటీల పై పొంతన లేకుండా మాట్లాడుతున్నారు .ఎన్నికలప్పుడు ఇన్ని హామీలు ఎలా అమలు చేస్తారంటే ఆర్థిక పరిస్థితిపై తమకు అవగాహన ఉందని భట్టి సహా కాంగ్రెస్ నేతలు ప్రజలను తప్పు దోవ పట్టించారు.ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చిందని స్పీకర్ ప్రసాద్ కుమార్ మాటలతో తేటతెల్లం అయ్యింది. అప్పుల గురించి కూడా కాంగ్రెస్ అబద్దాలు ప్రచారం చేశారు.ఏడాది పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం లక్షా 43 వేల కోట్ల రూపాయల అప్పులు చేసింది.రాష్ట్రం లో అప్పులతో పాటు రైతుల ఆత్మహత్యలు పెరిగాయి.రాష్ట్రం లో అంతా గందరగోళం, ఆగమ్యగోచరంగా తయారైంది.ఇక కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజా క్షేత్రం లో పోరాటం ఉధృతం చేస్తాం..ప్రభుత్వం మెడలు వంచి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యేలా చూస్తాం..అని మధుసూదనాచారి అన్నారు.మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మాట్లాడుతూ,మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళు లర్పించాం..ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వానికి 420 రోజులు నిండాయి హామీలు అమలు చేయలేకపోతున్న కాంగ్రెస్ పార్టీకి సద్బుద్ధిని ప్రసాదించాలని మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పించాం.దొంగ గాంధీలు తెలంగాణ కు వచ్చి తప్పుడు డిక్లరేషన్లు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టి కాంగ్రెస్ ను అధికారం లోకి వచ్చారు.
గాంధీ విలువలు కేసీఆర్ పాటిస్తే కాంగ్రెస్ వాటిని తుంగలో తొక్కింది. 420 హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ చార్ సౌ బీస్ పార్టీ గా మారింది. రైతు భరోసా, రుణమాఫీ,రేషన్ కార్డుల పై కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. కేసీఆర్ పై అబద్దాలు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ను మించిపోయారు. నిరుద్యోగులకు అశోక్ నగర్ లైబ్రరీ కి వచ్చి మరీ 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న రాహుల్ గాంధీ కనీసం అందులో పావలా వంతు కూడా ఇప్పించలేక పోయారు. కేసీఆర్ దేశం లో ఎక్కడ లేని విధంగా ఉద్యోగాలు ఇచ్చినా కాంగ్రెస్ నేతలు ఉద్యోగాలు ఇవ్వలేదని ప్రచారం చేశారు.గురుకులాల్లో పిల్లలు వసతులు లేకుండా ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదు.విద్యార్థుల తల్లిదండ్రుల గుండె కోత పై ప్రభుత్వం స్పందించడం లేదు యూరియా కు కూడా రైతులు చెప్పులు క్యూ లో పెట్టే పరిస్థితి వచ్చింది.రేవంత్ రెడ్డి కి మంచి బుద్ధి ని ఇచ్చి హామీలు అమలు చేసేలా చూడాలని జాతి పితను వేడుకుంటున్నాం.అని అన్నారు.

## షాద్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కుంట బడి)లో అద్భుత కార్యక్రమం..

**జాతీయ విపత్తులలో మనల్ని మనం ఎలా రక్షించుకోవాలి అనే విషయంపై అవగాహన కార్యక్రమం.**
**కార్యక్రమంలో ఎలా రక్షించుకోవాలి అనే విషయాన్ని కన్నులకు కట్టినట్టుగా చూయించిన ఎన్డిఆర్ఎఫ్ బృందం..**
**గుండె ఆగినప్పుడు సిపిఆర్ ఎలా చేయాలో చేసి చూపించిన ఎన్డిఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ గౌతమ్..**
**అవగాహన కార్యక్రమాల ద్వారా ఎంతో జ్ఞానం లభిస్తుందన్న విద్యార్థులు..**
**వినే దానికన్నా,చేసి చూపించడం వలన విద్యార్థులకు ఏళ్ల తరబడి గుర్తుంటుందన్న ప్రధానోపాధ్యాయురాలు కే భాగ్యమ్మ..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
పంచభూతాల నిలయమైన ప్రపంచంలో మానవజాతి మనుగడ సాగిస్తున్నప్పటికీ,కొన్ని కొన్ని పరిస్థితులలో జాతీయ విపత్తులు సంభవించినప్పుడు జరిగే ఆస్తి నష్టాన్ని, ప్రాణ నష్టాన్ని అంచనా వేయడం ఎవరి తరం కాదు.అటువంటి సందర్భాలలో మనల్ని మనం రక్షించుకుంటే ఈ జన్మకి ఇది చాలు అనే భావన మనసులో కలుగుతుంది.కానీ చాలామందికి విపత్తులు సంబంధించినప్పుడు ఎవరిని రక్షించాలి, ఎటు పోవాలి,ఎలా ప్రాణాలు రక్షించుకోవాలనే ఆలోచన ఆ కష్ట కాలంలో మన మదిని చేరదు.అలాంటి విపత్తులు సంభవించినప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అనుసంధానమైన ఎన్డిఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి ఎంతోమంది ప్రాణాలు కాపాడిన విషయాన్ని మనం ఇప్పటికే ఎన్నో న్యూస్ ఛానల్ లలో వార్తాపత్రికల్లో చూస్తూనే ఉన్నాం.ఆ ఎన్డిఆర్ఎఫ్ బృందం స్వయంగా తరలివచ్చి ఈరోజు పద్మావతి కాలనీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు జాతీయ విపత్తులు సంభవించినప్పుడు మనల్ని మనం ఎలా రక్షించుకోవాలి, ఎదుటివారిని ఇలా రక్షించాలి అనే విషయాలపై కన్నులకు కట్టినట్టుగా చూయించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కొనసాగించిన ఎన్డిఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ గౌతం తన సిబ్బందితో పలు రకాల రక్షణ సామాగ్రి ద్వారా, భూకంపాలు జరిగినప్పుడు ఎలా రక్షించుకోవాలి, తుఫాను వచ్చినప్పుడు ఎలా రక్షించుకోవాలి,నీటిలో మునిగినప్పుడు ఎలా ఎవరిని రక్షించుకోవాలి, ఆపదలో ఉన్నప్పుడు ఎలా రక్షించుకోవాలి, ఒక మనిషికి అకస్మాత్తుగా గుండె ఆగిపోతే సిపిఆర్ చేసి ఆ మనిషిని ఎలా రక్షించాలి అనే విషయంపై విద్యార్థులతో ప్రయోగం చేయించి స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మంచి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ,ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని మా స్కూల్లో నిర్వహించినందుకు ఎన్డిఆర్ఎఫ్ బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే భాగ్యమ్మ మాట్లాడుతూ చెవులతో వినే దానికన్నా చేసి చూపించడం వలన ప్రయోగాత్మకంగా విద్యార్థులు ఆ




విషయాన్ని చాలా ఏళ్ల తరబడి గుర్తుంచుకుంటారని ఇలాంటి అవగాహన కార్యక్రమాలు స్కూల్లో మళ్లీ ఒకసారి అయినా నిర్వహించాలని ఎన్డిఆర్ఎఫ్ బృందాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్డిఆర్ఎఫ్ బృందం, స్కూల్ అధ్యాపకులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాత్రికేయులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్

- 'మన మిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించిన మంత్రి లోకేశ్
- ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్
- ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే వాట్సాప్ గవర్నెన్స్ అని వ్యాఖ్య
- మొదటి విడతలో 161 రకాల పౌర సేవలు
- దీనికోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009 కేటాయింపు



అమరావతి,జనవరి 30ప్రజావినికిడి:
'మన మిత్ర' ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రజలు ధృవపత్రాలు, ఇతర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా పౌర సేవలను వేగవంతంగా అందజేసేందుకు వాట్సాప్ గవర్నెన్స్ కు కూటమి ప్రభుత్వం నాంది పలికింది. దేశంలో తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. ఈ సేవలను ఉండవల్లిలోని నివాసంలో ఈరోజు మంత్రి లోకేశ్ లాంఛనంగా ప్రారంభించారు. దీనికోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.
ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... యువగళం పేరుతో 3,132 కి.మీల పాదయాత్ర చేశాను. ఈ ఆలోచన యువగళం పాదయాత్ర నుంచి మొదలైంది. నా ప్రసంగాలు చూస్తే మీకు అర్థమవుతుంది. ఒక బటన్ నొక్కితే సినిమా చూస్తున్నాం, భోజనం వస్తోంది, క్యాబ్ వస్తుంది. ఒక బటన్ నొక్కితే ప్రభుత్వం ఎందుకు ప్రజల వద్దకు రాదనే ప్రశ్న ఉత్పన్నమైంది. ఆ ఛాలెంజ్ ను నేను స్వీకరిస్తున్నాని ఆనాడు చెప్పా. అందుకే 'మన మిత్ర' ప్రజల చేతిలోని ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించడం జరుగుతోంది అని మంత్రి లోకేశ్ అన్నారు. ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే వాట్సాప్ గవర్నెన్స్
యువగళం పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం కలిగింది. ఉదయం బస్సు దిగి పాదయాత్ర ప్రారంభించినప్పటి నుంచి మళ్లీ తిరిగి బస్సు ఎక్కేవరకు ప్రజలతో, కార్యకర్తలతో, నాయకులతో ఉన్నా. వారి సమస్యలు విన్నా. రైతులు, మహిళలు, విద్యార్థులు, కులవృత్తుల వారిని కలవడం జరిగింది. వారంతా ఒక్కటే అడిగారు.. కుల ధృవీకరణ పత్రం ఇన్నిసార్లు ఎందుకు తీసుకోవాలి అని. ఆదాయ ధృవపత్రం కోసం మళ్లీ అధికారుల వద్దకు ఎందుకు వెళ్లాలని అడిగారు. పవర్ బిల్లు చెల్లించాలంటే ఎందుకు సీమ్ లెస్ గా చెల్లించలేకపోతున్నాం? బస్సు ఎక్కిన తర్వాతే ఎందుకు టికెట్ తీసుకోవాలి? ముందే తీసుకోకూడదా? అని పదేపదే నన్ను అడిగారు. గత ఐదేళ్ల పాలనలో సర్టిఫికెట్లు రానివ్వకుండా చేశారు. దుగ్గిరాల మండలంలో ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసిన టీడీపీ అభ్యర్థికి నాటి ప్రభుత్వం కావాలని సర్టిఫికెట్ ఇవ్వలేదు. వ్యవస్థలో లోపాలను సరిచేయాలని భావించా. ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో మొదలైంది. ప్రతి ఇంట్లో, జేబులో స్మార్ట్ ఫోన్ ఉంది. 60 శాతం మందికి స్మార్ట్ ఫోన్ ఉంది. వారంతా వాట్సాప్ ఇన్ స్టాల్ చేసుకుంటారు. వాట్సాప్ తో వర్క్ చేయాలని యువగళం పాదయాత్ర సమయంలోనే అనుకున్నా. దీంతో మెటా ఇండియా హెడ్ సంధ్య గారిని కలిసి మాట్లాడడం జరిగింది. ప్రపంచంలో ఎక్కడా ఇన్ని సేవలు ఒకే ప్లాట్ ఫాం ద్వారా తీసుకురాలేదు. ప్రభుత్వ పరంగా కూడా ఎక్కడా లేదు. మీరు చేయగలుగుతారా? అని అడిగారు. గతేడాది అక్టోబర్ 22న ఢిల్లీలో మెటా సంస్థతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆ రోజు నేను ఛాలెంజ్ ను స్వీకరించాను. డిసెంబర్ నాటికి లాంఛ్ చేస్తామని చెప్పడం జరిగింది. ఎంఓయూ జరిగిన మూడు నెలల 9 రోజుల తర్వాత లాంఛ్ చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు.

### మొదటి విడతలో అందుబాటులోకి 161 రకాల పౌర సేవలు

వాట్సాప్ గవర్నెన్స్ కు 36 శాఖలను అనుసంధానించాల్సి ఉంటుంది. ఇది చాలా క్లిష్టతరమైన పని. మొదటి విడతలో 161 పౌర సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నాం. రెండో విడతలో 360 పౌర సేవలు ప్రారంభిస్తాం. ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి వాట్సాప్ గవర్నెన్స్. రియల్ టైంలో ధృవపత్రాలు అందించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుంది. సర్టిఫికెట్లు అందజేసినప్పుడు వాటిపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఏపీ గవర్నమెంట్ వెబ్ సైట్ కు ఆ లింక్ వెళ్తుంది. దీంతో నకిలీ సర్టిఫికెట్లకు ఆస్కారం ఉండదు.
బ్లాక్ చైన్ టెక్నాలజీ కూడా త్వరలోనే తీసుకురావాలని మేము నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పుడు నెంబర్ సెలెక్షన్ ద్వారా రెవెన్యూ, మున్సిపల్, ఎండోమెంట్ సర్వీసులతో పాటు అనేక సర్వీసులు తీసుకువచ్చాం. రెండో దశలో ఏఐ బాట్, వాయిస్ ద్వారా కూడా అమలు చేస్తాం. ప్రపంచంలోనే వాట్సాప్ గవర్నెన్స్ అమలు చేస్తున్న తొలి రాష్ట్రం మనది. దీనికి మరింత మెరుగులు దిద్దాల్సిన అవసరం ఉంది. ఇంకా నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. లోటుపాట్లు సరిచేసుకుని మరింత మెరుగ్గా దీనిని తీర్చిదిద్దుతాం. రియల్ టైం గవర్నెన్స్ లో కూడా అన్ని శాఖల నుంచి సమాచారాన్ని తీసుకుని క్రోడీకరిస్తున్నాం. డేటా లేక్ క్రియేట్ చేసి సీమ్ లెస్ సర్వీసెస్ అందిస్తాం. గత మూడు నెలలుగా మా టీం అహర్నిశలు కష్టపడ్డారు. గత 15 రోజులుగా టెస్టింగ్ చేస్తున్నాం. ఇంకా మెరుగులు దిద్దాలని నాకు అర్థమైంది. ఇదొక ప్రయాణం. ఆరు నెలల్లో ఐడియల్ ప్రొడక్ట్ గా తీర్చిదిద్దుతాం. అన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. పాదయాత్ర హామీని నిలబెట్టుకున్నా. ఆరు నెలల్లో ఎంతమార్పు వస్తుందో ప్రజలే చూస్తారు అని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్, హెడ్ సంధ్య దేవనాథన్ మాట్లాడుతూ.. ఈ రోజు మీ మధ్య ఉండటం చాలా ఆనందంగా ఉంది. 'మన మిత్ర' వాట్సాప్ సేవలు ప్రారంభించడం జరుగుతోంది. ప్రతి ఒక్కరి జీవితంలో వాట్సాప్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. 'మన మిత్ర' ద్వారా 161 పౌర సేవలను ప్రతి ఒక్కరికీ అందిస్తాం. ప్రజలు సులభంగా వినియోగించేలా వాట్సాప్ గవర్నెన్స్ ను రూపొందించాం. వాట్సాప్ గవర్నెన్స్ సేవల కోసం చాలా కృషిచేశామన్నారు. ఏపీ ప్రభుత్వంతో కలిసి మన మిత్రను మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.వాట్సాప్ డైరెక్టర్, ఇండియా హెడ్ రవి గార్గ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం. అయితే సింగిల్ ప్లాట్ ఫామ్ పై అన్ని రకాల సేవలు అందించడం ఎక్కడా లేదు. 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ను మరింత అభివృద్ధి చేసి మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. హాయ్ అని టైప్ చేయడం ద్వారా ప్రజలు సులభంగా పౌరసేవలను పొందవచ్చని అన్నారు. ప్రస్తుతం 161 రకాల సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఆర్టీజీఎస్ సీఈవో కె. దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

### పూర్తిస్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగం
### బెంగళూరు ఎక్ స్టెప్ -ఫౌండేషన్‌ను సందర్శించిన అధికార బృందం

హైదరాబాద్,,జనవరి 30ప్రజావినికిడి:
ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను పూర్తి స్థాయిలో ఉపయోగించడం ద్వారా రాష్ట్రంలో పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించడానికి గాను ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ లను పాఠశాల విద్యశాఖ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. విద్యార్థులలో మరింత మెరుగైన అభ్యాస పద్ధతులను, సాంకేతిక ప్రమాణాలను పెంపొందించడం లాంటి వినూత్న కార్యక్రమాలను ప్రవేశ పెట్టనున్నారు. దీనిలో భాగంగా, బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా నేతృత్వంలో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ కమీషనర్ కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహా రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ తదితరులున్నారు. విద్యా రంగంలో డిజిటల్ పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులలో విద్యా పరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఎక్ స్టెప్- ఫౌండేషన్ అగ్రగామిగా ఉంది. ఎక్ స్టెప్-



ఫౌండేషన్ విజనరీ టెక్నోక్రాట్, ఫిలాంత్రపిస్ట్, ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ అయినా నందన్ నీలేకని ఈ ఎక్ స్టెప్-ఫౌండేషన్ కు కో-ఫౌండర్ గానూ ఉన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల్లో డిజిటల్ పద్ధతులను ప్రవేశపెట్టి మరింత మెరుగైన సేవలను అందించడానికి ఈ ఎక్ స్టెప్- ఫౌండేషన్ ప్రారంభించారు. ఈ ఫౌండేషన్ ఇప్పటికే గుజరాత్, కర్ణాటక, ఒడిస్సా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పనిచేస్తోంది. గురువారం నాడు, బెంగుళూర్ లో ఎక్ స్టెప్-ఫౌండేషన్ ప్రతినిధులతో కలసి తెలంగాణా విద్యా శాఖ ప్రతినిధి బృందం విద్యారంగంలో
చేపట్టాల్సిన పలు ఇన్షియేటివ్ లపై చర్చించింది. ఫౌండషనల్ లిటరసీ, న్యూమెరసీ ప్రాథమిక విద్యా స్థాయిలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఆధారిత డిజిటల్ పద్ధతుల ద్వారా ప్రాథమిక స్థాయిలో రాయడం, చదవడం, సంఖ్యా పరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం. ఉపాధ్యాయులలో వృత్తిపరమైన ప్రమాణాలను పెంపొందించడం , పాఠశాల గదుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించడానికి ఉపాధ్యాయులకు డిజిటల్ పద్ధతులపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించడం వంటి విషాయల్లో వీటిని ఉపయోగిస్తారు. ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను సందర్శించిన, రాష్ట్ర విద్యా శాఖ ప్రతినిధి బృందం 2024 లో కేరళను సందర్శించి అక్కడి విద్యా రంగంలో చేపట్టిన ఆధునిక పద్ధతులను పరిశీలించింది. కేరళ ప్రభుత్వం కూడా తన రాష్ట్ర విద్యాశాఖలో ఏ.ఐ టూల్స్ లను పూర్తిస్థాయిలో వినియోగించుకొని మెరుగైన విద్యా ప్రమాణాలను సాధించిందని ఈ బృందం పరిశీలనలో గుర్తించింది. ఈ బెస్ట్ ప్రాక్టీసులను కూడా తెలంగాణా విద్యా శాఖలో ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఎక్ స్టెప్ -ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఈ ఏ.ఐ ఆధారిత విద్యను ప్రవేశ పెట్టడానికి తెలంగాణ సమగ్ర ప్రణాలికను రూపొందిస్తోంది. డిజిటల్ ఇనిషియేటివ్స్, ప్రాథమిక స్థాయిలో అభ్యసన నైపుణ్యాల పెంపు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు స్నేహపూర్వక అభ్యసన పద్ధతుల్లో సహాయం అందించడం రంగాల్లో ఈ ప్రణాళిక ను రూపొందిస్తున్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు

**కేంద్ర మంత్రి కుమారస్వామి**
**మూడు నెలల్లోగా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్న కేంద్ర మంత్రి**



,జనవరి 30ప్రజావినికిడి:
ఆధునికీకరణ, విస్తరణ తర్వాత విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఆర్థిక కష్టాలు మొదలయ్యాయని కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి తెలిపారు. విస్తరణ కోసం బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పులు భారంగా మారాయని చెప్పారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభమైన తర్వాత ఉత్పత్తి తగ్గిందని అన్నారు. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ కు రూ. 35 వేల కోట్ల అప్పులు ఉన్నాయని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని, ప్లాంట్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్లాంట్ ను సమర్థవంతంగా నిర్వహించి నెంబర్ వన్ ప్లాంట్ గా మారుస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్యాకేజీని సమర్థవంతంగా వినియోగించడంపై రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు.కార్మికుల సమస్యలను మూడు నెలల్లోగా పరిష్కరిస్తామని, సహకరించాలని కోరానని... దానికి యూనియన్లు అంగీకరించాయని తెలిపారు. 15 రోజుల్లోగా వర్కింగ్ ప్లాన్ ప్రకటిస్తామని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను పటిష్టం చేయడం తమ ముందున్న ప్రధాన కర్తవ్యమని అన్నారు.

## ఎపిలో పెరిగిన రిజిస్ట్రేషన్ ఛార్జీలు

### రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద రద్దీ

అమరావతి,,జనవరి 30ప్రజావినికిడి: రిజిస్ట్రేషన్ విలువల సవరణ జరగడంతో, ఏపీలో ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగనున్నాయి. దీంతో. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువల సవరణ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏపీలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద రద్దీ నెలకొంది. గుంటూరులో రాత్రయినా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది.మార్కెట్ విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ విలువలు సవరించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి సవరించిన విలువలు అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్‌ను ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువల పెంపు, తగ్గింపు చేసే అవకాశం ఉంది. పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఏడాది ఆగస్టు 1న, గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లకు ఒకసారి రిజిస్ట్రేషన్ విలువలు, స్ట్రక్చర్ విలువలను సవరించాలి. కానీ వైకాపా ప్రభుత్వం ప్రత్యేక రివిజన్ పేరుతో విలువలను పెంచి ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపింది. వీటిపై సమీక్షించిన కూటమి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విలువలను సవరించాలని నిర్ణయించింది.


## మా పథకాలపై బిఆర్ఎస్ తప్పుడు ప్రచారంద
## :మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

,జనవరి 30ప్రజావినికిడి:కాంగ్రెస్ ప్రజా పాలనలో అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గురువారం సాయంత్రం తనను కలుసుకున్న మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ఏడాది కాలంలో ఎక్కువ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం మాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఆన్ గోయింగ్ పథకాలు ఆగే ప్రసక్తే లేదు, నలభై ఏండ్ల రాజకీయ అనుభవంతో క్రెడిబులిటీ ఉన్న నాయకుడిగా చెబుతున్న ఇంతకంటే మంచి పాలన ఇంతవరకు నేను చూడలేదు అని మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారంతో ఎవరు ఆందోళన చెందొద్దని ఆయన కోరారు.
**అధికారులపై మంత్రి ఆగ్రహం**తన సొంత నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టకపోవడంపై స్థానిక ఇంజనీర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ సమస్య వస్తుందో తెలుసుకొని వెంటనే పనులను మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. సూర్యాపేట చీఫ్ ఇంజనీర్‌తో పాటు జిల్లా ఇరిగేషన్ అధికారులు వెంటనే హైదరాబాద్ రావాలని ఈఎన్‌సీని ఆదేశించారు.

## ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు

### ఇంటర్నెట్‌కు అనుసంధానిస్తున్నట్లు అనుమానం - ఇజ్రాయిల్ సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ వెల్లడి

న్యూఢిల్లీ,,జనవరి 30ప్రజావినికిడి:
చైనాకు చెందిన ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు కొనసాగుతోంది. చాట్‌జిపిటి ని మించి దూకుడు కనిపిస్తోంది. దీంతో ప్రపంచం షేక్ అవుతోంది. చైనా టెక్నాలజీకి ప్రపంచ టెక్కీలంతా ఆశ్చర్యపోతున్నారు. అభినందిస్తున్నారు. ఈ క్రమంలో ఆర్1 మోడల్ విడుదలతో మొత్తం ఇండస్ట్రీనే షేక్ చేస్తోంది. ఈనేపథ్యంలోనే ఆ సంస్థకు సంబంధించిన కీలక విషయాలను ఇజ్రాయెల్ కు చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ పేర్కొంది. డీప్‌సీక్ చాలా సున్నితమైన డేటాను ఓపెన్ ఇంటర్నెట్‌కు చేరుస్తున్నట్లు గుర్తించామని విజ్ తెలిపింది. 'దాదాపు ఒక మిలియన్‌కు పైగా లైన్ల డేటాను డీప్‌సీక్ సురక్షితంగా స్టోర్ చేయకపోవడంతో ఆ సమాచారం బయటకు వచ్చింది. వాటిలో డిజిటల్ సాఫ్ట్‌వేర్ కీస్, యూజర్ల చాట్ లాగ్స్ సైతం ఉన్నాయి. ఆ సంస్థ నుంచి చాలా సున్నితమైన డేటా ఓపెన్




ఇంటర్నెట్‌కు చేరిన విషయాన్ని గుర్తించాం' అని విజ్ బుధవారం తన బ్లాగ్ పోస్టులో పేర్కొంది. ఈ విషయంపై తన సంస్థ వారిని అప్రమత్తం చేసిన గంటలోనే డీప్‌సీక్ డేటాను భద్రపరిచిందని విజ్ సహ వ్యవస్థాపకులు అమీ లుత్వాక్ తెలిపారు. అంతేకాక.. ఇది కనుగొనడం చాలా సులభతరమన్నారు. ఇక, విజ్ సంస్థ పేర్కొన్న విషయాలపై డీప్‌సీక్ ఇప్పటివరకు స్పందించలేదు. చైనాలోని హాంగ్జౌకు చెందిన ఏఐ రీసెర్చ్ సంస్థ డీప్‌సీక్. చైనాలోని ప్రముఖ యూనివర్సిటీల నుంచి గ్రాడ్యుయేట్లతో ఓ బృందాన్ని ఏర్పాటుచేసుకున్న ఈ సంస్థ.. తాజాగా ఆర్1 పేరిట ఏఐ మోడల్‌ను ఆవిష్కరించింది. ఇది పూర్తిగా ఉచితం. పూర్తి అడ్వాన్స్ ఏఐ మోడల్‌ను ఇలా పూర్తిగా ఉచితంగా అందిస్తుండడం విశేషం. దీన్ని వాడినవారు ఇతర ఏఐ మోడళ్లను కంపేర్ చేస్తూ.. మెరుగైన పనితీరు కనబరుస్తోందంటూ సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో డీప్‌సీక్ ఒక్కసారిగా ప్రాచుర్యంలోకి వచ్చింది. యాపిల్ యాప్ స్టోర్‌లో ఇప్పటికే అగ్రస్థానంలోకి చేరిన ఈ యాప్.. గూగుల్ ప్లేస్టోర్‌లోనూ నంబర్.1 స్థానంలో నిలిచింది. అమెరికాలోనే కాకుండా దాదాపు 51 దేశాల్లో డీప్‌సీక్ ప్లే స్టోర్‌లో అగ్రస్థానంలో ఉందని యాప్‌ఫిగర్స్ సంస్థ చెబుతోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# శృతిని పెళ్లి చేసుకోమంటున్న ఫ్యాన్స్



కమల్ హాసన్ వారసురాలిగా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన శృతి హాసన్ గురించి కొత్తగా పరిచయం చేయనక్కర్లేదు. తండ్రి వల్ల ఇండస్ట్రీలోకి వచ్చినప్పటికీ అమ్మడు తనకంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది. కెరీర్ మొదట్లో ఫ్లాపులతో ఇబ్బంది పడ్డ శృతి తక్కువ టైమ్ లోనే సౌత్ లో మంచి హీరోయిన్ గా పేరు తెచ్చుకుంది. మొన్న జనవరి 28న శృతి పుట్టినరోజు. ఈ ఇయర్ శృతి 39వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. తనకు బర్త్ డే విషెస్ తెలిపిన ఫ్యాన్స్ కు, వెల్ విషర్స్ కు శృతి ఈ సందర్భంగా థ్యాంక్స్ తెలియచేస్తూ ఓ నోట్ ను రిలీజ్ చేసింది. ఆ నోట్ లో 2025 మెమరబుల్ ఇయర్ అని, నేను దాన్ని ఫీలవుతున్నానని శృతి ఈ సందర్భంగా తెలిపింది. కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ కలయికలో తెరకెక్కుతున్న కూలీ సినిమాలో శృతి కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా సెట్స్ లోనే కూలీ చిత్ర యూనిట్ తో కలిసి శృతి తన పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకుంది. కూలీ కాకుండా తన చేతిలో ట్రైన్ అనే మరో తమిళ సినిమాతో పాటూ సలార్2లో కూడా శృతి నటించనుంది. 2025 మెమొరబుల్ ఇయర్ అని థాంక్స్ నోట్ లో చెప్పిన శృతికి కొంతమంది ఆమె ఫ్యాన్స్, ఈ ఇయర్ ను మరింత మెమొరబుల్ చేయడానికి పెళ్లి చేసుకోమని చెప్పారు. 40వ సంవత్సరంలోకి అడుగుపెట్టే లోపే పెళ్లి చేసుకోమని శృతికి ఆమె ఫ్యాన్స్ సలహాలు ఇస్తున్నారు. కానీ తనకు పెళ్లి మీద పెద్దగా నమ్మకం లేదని శృతి గతంలోనే తెలిపింది.

# పాన్ కార్డులో మార్పులు చేయాలి

## : విజయ్ సేతుపతి



పాన్ కార్డులో మార్పులు చేయాలని కేంద్రానికి నటుడు విజయ్ సేతుపతి విజ్ఞప్తి చేశారు. పాన్ కార్డు సమాచారాన్ని తమిళంలోనూ అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తాజాగా జరిగిన ఓ ఈవెంట్‌లో పాన్ కార్డులో మార్పులపై మాట్లాడారు. పాన్ కార్డుకు సంబంధించిన సమాచారం, అప్‌డేట్‌లను తమిళంలో అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రజలకు అర్ధమయ్యే భాషలో ఉంటే సమస్యలను మరింత తేలిగ్గా పరిష్కరించుకోవచ్చని విజయ్ సేతుపతి తెలిపాడు. పాన్‌కార్డు సంబంధించిన సమాచారం బహుళ బాషల్లో ఉండాలని ఆయన విన్నవించారు. ప్రస్తుతం పాన్ కార్డు వివరాలు హిందీ, ఇంగ్లీష్ బాషల్లో మాత్రమే ఉన్నాయని వివరించారు. ఈ రెండు భాషలు రానివారు పాన్ కార్డు అప్‌డేట్‌ల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాన్ కార్డు వైబ్‌బైట్‌లో తమిళంలో సమాచారం ఉంటే తమిళులకు అర్థమవుతుందన్నారు. విజయ్ సేతుపతి నటించిన విడుదల 2 సినిమా విడుదల కానుంది. వెట్రిమారన్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి నటిస్తున్నారు. విడుదల పార్ట్ 1కి కొనసాగింపుగా తీస్తున్నారు.

# బాలీవుడ్ కు సౌత్ స్టార్స్ అవసరం ఉంది

## : రెజీనా



తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ భాషల సినిమాలలో నటించిన రెజీనా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. పలు ఐటెం సాంగ్స్ లో కూడా రెజీనా మెరిసింది. సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లలో కూడా నటిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ బాలీవుడ్ పై షాకింగ్ కామెంట్స్ చేసింది. బాలీవుడ్ కు ప్రస్తుతం సౌత్ స్టార్స్ అవసరం ఉందని రెజీనా సంచలన వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం బాలీవుడ్ కు అంతకు మించి వేరే ఆప్షన్ లేదని చెప్పింది. గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవని... దక్షిణాదికి చెందిన యాక్టర్లకు గతంలో బాలీవుడ్ అవకాశం దొరకడం కష్టంగా ఉండేదని... సౌత్ నుంచి వచ్చే వారికి అక్కడ ఛాన్సులు ఉండేవి కాదని తెలిపింది. భాషా పరమైన ఇబ్బందులు కూడా దానికి ఒక కారణం కావచ్చని చెప్పింది. కరోనా తర్వాత పరిస్థితి మారిపోయిందని రెజీనా తెలిపింది. దక్షిణాది స్టార్స్ కు బాలీవుడ్ లో కూడా అవకాశాలు ఇస్తున్నారని చెప్పింది. వారి చిత్రాలను ఎక్కువ మంది ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేందుకు దక్షిణాది యాక్టర్లను తీసుకోవడం వారికి అవసరంగా మారిందని తెలిపింది.

# వ్వాటే స్టయిల్ జగ్గూభాయ్



ఫ్యామిలీ ఆడియెన్ మెచ్చే హీరోగా జగపతిబాబు కొన్నేళ్ల పాటు టాలీవుడ్‌లో రాణించారు. కథానాయకుడిగా శోభన్ బాబు వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేసిన జగపతి కొన్ని వరుస ఫ్లాపుల కారణంగా హీరోయిజాన్ని వదిలి విలన్ పాత్రల వైపు మొగ్గు చూపారు. ఆ సమయంలో అతడి బ్యాడ్ స్క్రిప్ట ఎంపికల గురించి చాలా చర్చ సాగింది. అయితే అతడు విలన్ గా, సహాయ నటుడిగా అద్భుతంగా రాణించారు. తన సంచలనాత్మక నిర్ణయంతో అందరిలో స్ఫూర్తిని నింపారు. ఉన్నది ఉన్నట్టు ముక్కు సూటిగా మాట్లాడేందుకు, తన తప్పుల్ని ఒప్పుకునేందుకు జగపతిబాబు ఏనాడూ వెనకాడడు. సూటిగా ఉన్నదున్నట్టు చెప్పడం ఆయన నైజం. ఇటీవల సోషల్ మీడియాల్లోను ఆయన స్పీడ్ గా ఉన్నారు. తాజాగా అతడు షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ అభిమానుల్లో హాట్ టాపిక్ గా మారింది. జగ్గూభాయ్ స్టైలిష్ ఫ్యాంట్ ధరించి, బ్లాక్ టీషర్ట్ పై లాంగ్ కోట్ తో ఎంతో స్టైలిష్ గా కనిపించాడు. కళ్లకు ఆ రేబాన్, మెడలో ఎగ్జిక్యూటివ్ బ్యాగ్ తో స్టైల్ అదిరిపోయింది. ఈ ఫోటోగ్రాఫ్ లో అతడు ఎంతో నేచురల్ గా కనిపిస్తున్నాడు. అంతకుమించి అతడి ఫ్యాషన్ సెన్స్ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఇన్ స్టాలో షేర్ చేసిన ఈ ఫోటోగ్రాఫ్ కి అతడు ఇచ్చిన క్యాప్షన్ కూడా ఆకట్టుకుంది.బజారుకి పోదాం రండి! అంటూ జగపతి ఫన్నీ కోట్ ని ఇచ్చారు. కెరీర్ మ్యాటర్‌కి వస్తే... జగపతిబాబు ఇటీవల స్టార్ హీరోల సినిమాల్లో సహాయక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండ్, శ్రీమంతుడు, నాన్నకు ప్రేమతో, రంగస్థలం,

# స్టార్ డైరెక్టర్‌తో టిల్లు



ఎంత పెద్ద డైరెక్టర్ కి అయినా హీరో దొరకడం కష్టంగా మారిన సంగతి తెలిసిందే. స్టార్ హీరోలంతా వేర్వేరు ప్రాజెక్ట్ లతో బిజీగా ఉంటున్నారు. ఎప్పుడో జరిగిన కమిట్ మెంట్లను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. టైర్ -2 హీరోలు కూడా అంతే బిజీగా ఉంటున్నారు. పైగా టాలీవుడ్ ది పాన్ ఇండియా రేంజ్ కావడంతో? హీరోల ప్లానింగ్ కూడా అదే లెవల్లో ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆషామాషీ కథలతో అప్రోచ్ అయితే పనవ్వడం లేదు. బ్లాక్ బస్టర్ ఇచ్చిన డైరెక్టర్లు కూడా క్యూలో ఉంటున్నారు. %-%ఫ్యామిలీ స్టార్%-% తర్వాత తర్వాత దర్శకుడు పరుశురాం ఇంత వరకూ కొత్త ప్రాజెక్ట్ ప్రకటించని సంగతి తెలిసిందే. అంతకు ముందు మహేష్ తో %-%సర్కారు వారి పాట%-% అంటూ మాస్ హిట్ అందుకున్నాడు. అలాంటి డైరెక్టర్ ఫ్యామిలీ స్టార్ తర్వాత హీరో కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. చూసి చూసి అతడు తాజాగా యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డను సెట్ చేసినట్లు తెలుస్తోంది. ఇద్దరి కాంబినేషన్ లో ఓ సినిమాకి రంగం సిద్దమవుతున్నట్లు సమాచారం. ఇటీవలే లైన్ వినిపించిన పరుశురాం నచ్చడంతో దాన్ని డెవలప్ చేసే పనిలో ఉన్నాడుట. ఆ పనులు ఏడాది ద్వితియార్థానికి పూర్తవుతాయని అంటున్నారు. అనంతరం చిత్రాన్ని పట్టాలెక్కించాలని ప్లాన్ చేస్తున్నారట. ఈ చిత్రాన్ని నిర్మించడానికి దిల్ రాజు ముందుకొచ్చారట. ఫ్యామిలీ స్టార్ ని కూడా రాజుగారే నిర్మించిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా భారీ అంచనాల మధ్య రిలీజ్ అయినా ఆశించిన ఫలితాలు సాధించలేదు. నిర్మాతకు నష్టాలే తెచ్చి పెట్టింది. ఇప్పుడా నష్టాలను పూడ్చడం కోసం మరో సినిమా పరశురాం అదే బ్యానర్లో చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. సిద్దు జొన్నల గడ్డ మంచి ఫాంలో ఉన్నాడు. యూత్ ఫుల్ హీరోగా మంచి క్రేజ్ ఉంది. యూత్ ఫుల్ స్టోరీలు రాయడంలో పరశురాం స్పెషలిస్ట్ . ఈ నేపథ్యంలో సిద్దు కోసం మంచి స్టోరీ సిద్ధమవుతుందనే అంచ నాలున్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613